బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవు
-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని, ఎవరైనా వేసినట్లయితే చర్యలు తప్పవని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి.రాజమౌళి హెచ్చరించారు. సోమవారం స్వచ్ఛతత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని జాలిగామ బైపాస్ రోడ్డులో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెట్లను పెంచడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరం చెట్లను నాటి వాటిని కాపాడుకోవాలన్నారు. మానవాళికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బబ్బూరి రజితగౌడ్, కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నంగునూరి విజయలక్ష్మి సత్యనారాయణ, షరీఫ్ ఉమర్, ఇస్మాయిల్, మున్సిపల్ ఏఈ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మెప్మాఅధికారి సరిత, నాయకులు, ఆర్పిలు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెం.25ను వెంటనే సవరించాలి : వెంకట్రాంరెడ్డి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయినప్పటికీ కొంతమంది ఉపాధ్యాయులను రిలీవ్‌కాకుండానే పాత పాఠశాలల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించిన జీవోనెం.25ను జారీ చేసిందని, జీవోనెంబర్‌ను వెంటనే సవరించాలని పిఆర్‌టియు మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోనెం.25లో పదికంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలకు రెండవ పోస్టు కేటాయించడం శుభపరిణామమే అయినప్పటికీ ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి సమతూకంగా లేకపోవడం వల్ల ప్రభుత్వం మరొకసారి పునరాలోచించి ఆ జీవోను సవరించాలన్నారు. దీనివల్ల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై తీవ్రమైన వత్తిడి పెరిగి ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలు మెరుగుపడాలంటే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ బాగుండాలనే ఉద్దేశంతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెడుతున్నందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

రుణ మాఫీ చేయాలంటూ కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

అర్హులమైనా రుణమాఫీ కాలేదని వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం వెంటనే రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌లో వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో సుమారు వంద మందికి పైగా రుణమాఫీకి అర్హులైన ప్పటికీ రుణమాఫీ కాలేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో వినతి పత్రం ఇవ్వడానికి వస్తే కనీసం కలెక్టరేట్‌లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన నేటికీ అమలు కాలేదన్నారు. అర్హులైన రైతులకు రుణ మాఫీ చేయకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి : ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 28వ తేదీన జిల్లా కోర్టులో జాతీయ లోకన అదాలత్ కార్యక్రమం ఉందని, జాతీయ లోక్ అదాలత్ లో సామరస్యఫోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల మట్టూ తిరగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లీస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లీస్ట్ అవుట్ చేసిన అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది కృషిచేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసుల్లో రాజీ శాతం పెంచాలని సూచించారు. ఈ రాజీ కేసులు మెదక్ పట్టణంలోని 8వ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జ్ కోర్టు ఆవరణలో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ మెదక్ జిల్లా చైర్మన్‌గా లక్ష్మణ్‌కుమార్

కొల్చారం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: జాతీయ మానవ హక్కుల కమిటీ మెదక్‌జిల్లా చైర్మన్‌గా కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు జి.లక్ష్మణ్‌కుమార్‌ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గీత కార్మికులు రాజకీయాల్లో రాణించాలి
బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : బిజెపిలో అధిక సభ్యత్వాలు చేయించి ఇతర మండలాలకు కొమురవెల్లి మండలాన్ని ఆదర్శంగా నిలపాలాని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల ఆనంద్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఓబిసి మోర్చా గీతసెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గీత కార్మికుల కుటుంబాలకు ప్రతి ఇంటికి బిజెపి సభ్యత్వం అందించాలన్నారు. గీత కార్మికులు రాజకీయాలో రాణించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచి విజయం సాధించాలన్నారు. బిజెపిలో సభ్యత్వాలు స్వీకరించడానికి అన్ని వర్గాల ప్రజలు ఉత్సహంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. అనంతరం పలువురికి ఆన్‌లైన్ సభ్యత్వాలు అందించారు. జిల్లా గీత సెల్ కన్వీనర్‌గా మండలానికి చెందిన ఘనబోయిన శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించి నియామకం పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి వెంకటేష్‌గౌడ్, బైరి శంకర్ యాదవ్, దివాకర్, సతీష్‌గౌడ్, బాలేష్‌గౌడ్, మధు, కనకయ్య, కర్ణాకర్, తడకపల్లి కనకయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : మాజీ ఎమ్మెల్యే

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

ఇందిరమ్మ పాలనను తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రాయలసీమ ఫ్యాక్షన్‌ను తలదన్నేలా రాక్షస పాలన కొన సాగిస్తుందని విపక్ష ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి వారి ఇండ్లపై దాడులకు తెగడబడుతుందని హుస్నాబాద్ మాజీఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితులపై ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీసేందుకు గాంధీ అసుపత్రికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను నిర్భంధంగా అరెస్టు చేసి తీసుకెళ్లడంన సరికాదన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగ్రామంలో ఆమె ఇంటిపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీని మించి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు గుండా పాలన నడుస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వారిని గుర్తించి చట్ట పరంగా కఠినంగా శిక్షించాలన్నారు.

రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 60 కోట్లు

◆ మారుమూల గ్రామాలకు రోడ్లు ఉండాలి ◆ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :

హుస్నాబాద్ నియోజకవర్గంలోని రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో మంజూరైన నిధులలో పంచాయతీరాజ్ ఎమ్ఆర్ఆర్ గ్రాంట్ కింద రూ. 10 కోట్లతోపాటు సిఆర్ఆర్ నుండి రూ. 50 కోట్లు విడుదలయ్యాయని, ఎన్నికల సమయంలో ప్రతీ మారుమూల గ్రామానికి రోడ్డు వేయాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్ఆర్ఆర్ గ్రాంట్ల ద్వారా మంజూరైన నిధులతో సైదాపూర్ మండలంలోని జడ్పిరోడ్ నుండి రాములపల్లి నుండి ఎల్లంపల్లి ఎక్స్ రోడ్డు వరకు రూ. 88 లక్షలు, ఘనపూర్ నుండి ఆక్కూర్ వరకు రూ. 23.7 లక్షలు, చిగురుమామిడి మండలంలో చిగురుమామిడి నుండి ముదిమాణిక్యం(వయా లంబాడిపల్లి) వరకు 122 లక్షలు, గాగిరెడ్డిపల్లి నుండి లంబాడిపల్లి(వయా బరిగెలపల్లి) వరకు 28లక్షలు, సుందరగిరి నుండి మడత వరకు 10 లక్షలు, భీమదేవరపల్లి మల్లారం నుండి వయా రసూల్‌పల్లి వరకు 86 లక్షలు, హవదార్‌పల్లి నుండి ఎర్రబెల్లి వరకు 37 లక్షలు, ఎల్కతుర్తి మండలం దండెపల్లి నుండి దేశరాజ్‌పల్లి 102 లక్షలు, హుస్నాబాద్ మండలంలోని మడత(ఉల్లంపల్లి) హుస్నాబాద్ వరకు పిడ్యూడి రోడ్డు 170 లక్షలు, కోహెడ మండలం బిటిరోడ్డు రెన్యూవల్ పనులు బస్వాపూర్ నుంచి కోహెడ మీదుగా వయా ధర్మసాగర్‌పల్లి, మోతిరాంతండా మీదుగా చంద్రనాయక్‌తండా, ఆరెపల్లి వరకు 281.83 లక్షలు, నారాయణపూర్ నుండి శ్రీరాములపల్లి వరకు 52.10 లక్షలు, పంచాయతీ రాజ్ గ్రాంట్ల నుండి హుస్నాబాద్ మండలం లోని నాగారం మహ్మదాపూర్ వయా ఉమ్మాపూర్ వరకు 277 లక్షలు, తోటపల్లి నుండి పూసవర్లపల్లి వరకు 257 లక్షలు, అంబయ్యపల్లి నుండి బంజేరుపల్లి మీదుగా పందిల్ల వయా గొల్లపల్లి వరకు 247 లక్షలు, పొట్లపల్లి నుండి పర్వేద వరకు 207 లక్షలు, సైదాపూర్ మండలంలోని అమ్మనగుర్తి నుండి వంగర ఎక్స్‌రోడ్డు వయా గుండ్లపల్లి, కాషతుర్క కాలనీ వరకు 317 లక్షలు, చిగురుమామిడి మండలం బిటి రోడ్డు సుందరగిరి నుండి చిగురుమామిడి ఎక్స్‌రోడ్ వయా బంజేరుపల్లి వరకు 222 లక్షలు, భీమదేవరపల్లి మండలం ముత్తారం గట్ల నర్సింగాపూర్ ఎక్స్‌రోడ్డు వరకు 374 లక్షలు, భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఎస్‌బిహెచ్ బ్యాంకు నుండి కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు వరకు 135 లక్షలు, కొప్పూరు నుండి కొత్తపల్లి వరకు 117 లక్షలు, దామెర నుండి కొత్తపల్లి వరకు 347 లక్షలు, దామెర బైపాస్‌రోడ్‌కు 87 లక్షలు, చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి నుండి బైపాస్‌రోడ్ రేగొండ వరకు 197 లక్షలు, చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు 297 లక్షలతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం గొట్లమిట్ట నారాయణాపూర్ లో హైలెవల్ బ్రిడ్జి కోసం 91.55 లక్షలతో పాటు రోడ్లు లేని ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఇంకా మిగిలిపోయిన రోడ్లు, బ్రిడ్జిలు ఉంటే త్వరలో పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి నియోజకవర్గంలో 100 శాతం రోడ్డు లేని గ్రామం లేకుండా కృషి చేస్తామని సూచించారు.

విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

వ్యాస రచన పోటీల్లో హుస్నాబాద్ విద్యార్థులు ప్రతిభ
జిల్లా స్థాయిలో మొదటి రెండు స్థానాలు కైవసం

హుస్నాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : వికాస తరంగిణి,ట్రస్మా వారు ఇటీవల హైదరాబాద్‌లోని చిన్న జీయర్‌స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో హుస్నాబాద్ లోని సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం తో పాటు కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి సిద్దిపేట జిల్లా మొదటి, రెండవ స్థానాలలో బహుమతులు సాధించారు. స్వతంత్రం తెచ్చిన ఫ్రీడమ్ ఫైటర్స్‌కు కృతజ్ఞత తెలపడం అనే అంశంలో పట్టణానికి చెందిన సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి కంసాని చరణి జిల్లా ప్రథమ బహుమతి సాధించడంతో పాటు కేరళ స్కూల్ విద్యార్థిని ఎల్ వైష్ణవి 8వ తరగతి విద్యార్థి రెండవ స్థానంలో నిలవగా ఇద్దరు విద్యార్థులకు ఆదివారం రోజున చిన్న జీయర్ స్వామి వారు వారి చేతుల మీదుగా రూ 3వేల తోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.సోమవారం రోజున బహుమతులు ప్రశంసా పత్రాలతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి, కేరళ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్, కరస్పాండెట్ అల్లి శైలేందర్‌లు ప్రశంసాపత్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థులు జిల్లా మొదటి రెండవ స్థానాలలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

కవితల పోటీల్లో గుండం మోహన్‌రెడ్డికి ద్వితీయ బహుమతి

నర్సాపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: విమల సాహితి సమితి ఆధ్వర్యంలో మనసు..మమత అనే అంశంపై నిర్వహించిన 24వ కవితలపోటీల్లో నర్సాపూర్‌కు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుండం మోహన్‌రెడ్డికి ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. విమల సాహితి సమితి వ్యవ స్థాపకులు డాక్టర్ జెల్లి విద్యాధర్ నుంచి ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా గుండం మోహన్‌రెడ్డి విమల సాహితి సమితీ గౌరవ సంపాదకులు శైలజ,నర్వహణ కమిటీ అడ్మిన్ డాక్టర్ రాధా కుసుమ, సంపాదకులు రోహిణి వంజారి, సహసంపాదకులు మంజుల,సూర్య, కృష్ణవేణి, పరాంకుశం, డాక్టర్ మల్లెపోగు వెంకటలక్ష్మమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులకు బ్యాంక్ అధికారులు న్యాయం చేయాలి
-టీఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు బంగారిగల్ల దుర్గయ్య

కొల్చారం, సెప్టెంబర్23 ప్రభాతవార్త: రుణమాఫీ, ముద్ర రుణాల గురించి సోమవారం మండల పరిధిలోని రంగంపేటలో జరిగిన కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు బంగారిగల్ల దుర్గయ్య మాట్లాడారు. రంగంపేట ఎస్‌బీఐ బ్రాంచిలో రైతులకు మోసం జరుగుతుందని, ఆధార్ తప్పుగా ఉందని, పట్టా పాస్‌బుక్ తప్పుగా ఉందని కరెక్ట్‌గా ఉన్నా వారికి డబ్బులు పడటం లేదని, రైతులను బ్యాంకు చుట్టూ తిప్పించుకున్నారని అన్నారు. కానీ బ్యాంక్ అధికారులు మాత్రం వారి బాధలను పట్టించుకోవడం లేదని, 10 సంవత్సరాలు గడిచినా కేంద్ర ప్రభుత్వ ముద్ర లోన్ నిధులను బ్యాంక్ అధికారులు ప్రజలకు చేరవేయడం లేదన్నారు. కావున పై అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని చిన్న రైతులు, చిన్న వ్యాపారులకు న్యాయం చేయాలని అన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి
ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ కుమారస్వామి

హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలలను వెంటనే ఇప్పించాలని ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మెన్ కటకం కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఉద్యమకారులతో కలసి డిఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడిపె మల్లేష్‌తో కలిసి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి కేసుల పాలై లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 250 గజాల ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇండ్లు కట్టించి నెలకు 25 వేల పెన్షన్,హెల్త్ కార్డులు,వారి పిల్లలకు ఉచిత విద్య,బస్ ప్రయాణం,అంత్యోదయ కార్డులు,ప్రభుత్వ కార్యాలయాల్లో అర్హతను బట్టి ఉద్యోగాలు ఇప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారులు సంజీవరెడ్డి, శ్రావణ్‌కుమార్, అంకుషావళి, భాగ్యలక్ష్మీ, ఎల్లవ్వ, సారయ్య, ఎల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. హక్కుల సాధన కోసం ఈనెల 27న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా గౌరిగారి ఆగమయ్య

నర్సాపూర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన గౌరిగారి ఆగమయ్య నియామకం అయ్యారు. బహుజన రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకల డానియల్ ఆధ్వర్యంలో గౌరిగారి ఆగమయ్య బహుజన సమితి జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గౌరిగారి ఆగమయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధితోపాటు డాక్టర్ బిఆర్ అంబెద్కర్ ఆశయ సాధన కోసం, వీరనారీ చాకలి ఐలమ్మ పోరాటప్రతిమను కొనియాడుతూ,పూలే అడుగు జాడల్లో నడవాలన్న ఆకాంక్షతో ఈ పార్లీలో చేరుతున్నానని ఆయన తెలిపారు. ఈ మేరకు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈమేరకు బహుజన రక్షణ సమితీ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకలకుగాను రాష్ట్ర అధ్యక్షులు పాకల డానియల్ కు.నాయక్దులకు గౌరిగారి ఆగమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

వర్గల్‌లో భూనిర్వాసితుల ఆందోళన

వర్గల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):

వర్గల్ మండలకేంద్రంలో టిజిఐఐసిలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందించిన ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు గత ప్రభుత్వం ఇచ్చినప్పటికీ కబ్జాలు చూపించకపోవడంతో రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. 1495, 1510 సర్వే నెంబర్లలో నిర్మాణాలు చేపడుతున్న కంపెనీల ప్రతినిధులతో రైతులు మాట్లాడుతూ ప్లాట్లు, ప్యాకేజీలు పూర్తి స్థాయిలో అందించిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కొంత మంది భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, దానిపై రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వేలు నిర్వహించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశంలో వనరులున్నా అభివృద్ధి లేదు

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త

దేశంలో ఎన్నోవనరులున్నా నిరుద్యోగంతో యువత, పేదరికంలో ప్రజలు అల్లాడుతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో కమ్యూనిస్టు దేశమైన వియాత్నం స్టడీ టూర్ పర్యటన ముగింపుకుని మొదటిసారి ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చాడ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం పాలకులు చిత్తశుద్ధితో ఆలోచిస్తే దేశం ఎప్పుడో అభివృద్ధి చెందేదన్నారు.పాలకుల నిర్లక్ష్యంతోనే భారత దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోని నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు నేటి యువత ముందుండి ప్రజా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, సినీ రచయిత మురళిమధు, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, బాలయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, ట్రస్మా నాయకులు కాయిత నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, రాజేందర్, చిట్టి గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ ఎంపిడివో కైలాసం, నాయకులు విజయ, రజిత, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి
-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం 148 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత మేరకు సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని, పరిష్కారం కాని సమస్యలపై ప్రజలకు వివరిస్తూ ప్రజావాణిపై నమ్మకం ఏర్పరిచే విధంగా చూడాలన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల వివరాలను తెలియజేశారు. ధరణి-50, రుణమాఫీ-9, డబుల్ బెడ్‌రూం ఇండ్లు-5, ఇతర సమస్యలు-84 మొత్తం 148 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, డీపీవో యాదయ్య, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఇతర శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు పరిష్కరిస్తాం : తహసీల్దార్

పాపన్నపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రెవెన్యూకార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తామని తహసీల్దార్ సతీష్ పేర్కొన్నారు. సోమవారం భూ సంబంధిత సమస్యలపై 12 దరఖాస్తులు వచ్చినట్లు సతీష్ వివరించారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మండలంలో ఏ గ్రామంలో భూసమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
డిఆర్వో నాగ రాజమ్మ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజావాణిలో వచ్చిన దరఖా

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : డిసి

అత్తాపూర్ సెప్టెంబరు23,ప్రభాతవార్త : భారీ వర్షాలు కురిస్తుండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిసి రవి కుమార్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలల్లో నీరు నిలిపోయాయి.సోమవారం ఉదయం అధికారులతో కలిసి డిసి రవి కుమార్ పలు ప్రాంతాల్లో పర్యటించారు.శాంతి నగర్ వద్ద నిలిచిన నీటి సిబ్బందితో క్లీయర్ చేయించారు.అనంతరం డిసి మాట్లాడుతూ..... రాబోయే 3 రోజులు భారీ వర్షాల పడే అవకాశం ఉంది కాబట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి తోలిగిస్తు ప్రయాణీకులు,స్థానికుల ఎలాంటి ఇబ్బందుల లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది,పాల్గొన్నారు.

ప్రజావాణీకి మూడు ఫిర్యాదులు

అత్తాపూర్ సెప్టెంబరు23,ప్రభాతవార్త :

ప్రజావాణీ దరఖాస్తులను సత్వరగా పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి పలువురు నుండి ఫీర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ....ప్రజావాణీకి 3 ఫీర్యాదులు రావడం జరిగిందని వాటిన్ని తొందరగా పరిష్కరిస్తామని సర్కిల్ పరిధిలో ఎలాంటి సమస్యలు తమ దృష్టికి తీసుకోరావాలని సూచించారు.

ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి

చార్మినార్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త : నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకంది.ఎస్ఐ నర్సింహ్మ కథనం ప్రకారం.....పాతబస్తీ బహదూర్‌పుర ప్రాంతానికి చెందిన నీలేష్ (43)కు భార్య,ముగ్గురు పిల్లలు కలరు.నీలేష్ కిరాణాలో షాపులో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కాగా ఈ నెల 22వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో పని మీద నీలేష్ పురానాపూల్ వంతెన మీద నుంచి నడుచుకుంటూ బేగం బజార్ వెళుతున్నాడు.అదే సమయంలో వెనుకనుంచి గుర్తు తెలియని ద్విచక్ర వాహనం వచ్చి నీలేష్‌ను ఢీకొట్టింది.ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన నీలేష్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతి చెందిన నీలేష్ మృత దేహానికి సోమవారం ఉస్మానియా మార్చురిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ప్రమాదానికి కారకుడైన ద్విచక్ర వాహనదారుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ నోట్లతో వ్యాపారికి టోకరా

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

దుబాయ్ కరెన్సీని పోలి ఉండే నకిలీ నోట్లతో ఓ ముగ్గురు వ్యక్తులు వ్యాపారికి టోకరా వేసిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బోరబండ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫంకజ్ జైన్ బోరబండ సైట్ 1లో పాస్ బ్రోకర్ వ్యాపారం చేస్తుంటారు. ఈ నెల 19న రహ్మత్‌నగర్‌కు చెందిన ఉపేందర్, ఫయూమ్, అబూద్ అనే వ్యక్తులు సైట్ 1లో ఉన్న పంకజ్ ఇంటికి వెళ్ళారు. ఆ సమయంలో ఫంకజ్ జైన్ ఇంట్లో ఉండగా ఆ ముగ్గురు తమ వద్ద ధీరమ్స్‌ని పోలిన నోట్లును ఆయనకు ఇచ్చారు. వారు ఇచ్చిన రెండు ధీరమ్స్‌కు రూ.9,120 ఇండియన్‌న కరెన్సీని వారికి ఇచ్చాడు. అదే రోజు వారు మరో 20 ధీరమ్స్‌తో పోలీన నకిలీ నోట్లను ఫంకజ్ ఇంటికి వారు తీసుకురావడంతో ఆయన వాటిని తీసుకుని మొత్తం రూ.9,120 వారికి ఇచ్చాడు. అనంతరం ఇంటికి చేరుకున్న తన కుమారుడు సౌరబ్‌కు తండ్రి పంకజ్‌జైన్‌కు 22 దీరమ్స్‌ను ఇవ్వగా సౌరబ్ వాటిని పరిశీలించడడంతో అవి నకిలలీ దీరమ్స్ అని గ్రహించాడు. దీంతో మోసపోయామని గ్రహించిన వారు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బోరబండ పోలీసులు తెలిపారు.

గంజాయి విక్రేతతో పాటు మరో ఏడుగురు మంది అరెస్టు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త

గంజాయి విక్రేతతో పాటు దానిని సేవిస్తున్న మరో ఎనమిది మంది వినియోగదారులను జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని పరీక్షలు నిర్వాహించి నిర్ధారించి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు సబ్ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తన బృందంతో కలిసి విస్తృతనిఖీలు చేస్తున్న సమయంలో జీడిమెట్ల రామిరెడ్డినగర్‌లో గంజాయి సేవిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీనితో సబ్ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తన బృందంతో కలిసి రామిరెడ్డినగర్‌లో సదరు ప్రదేశానికి వెళ్లి తనిఖీచేయగా అప్పటికే అక్కడ ఎనమిదిమంది గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే పరీక్షలు నిర్వహించే బృందాన్ని పిలిపించి పరీక్షలు చేయగా వారు గంజాయి సేవిస్తున్నట్లు నిర్ధారించారు. రామిరెడ్డినగర్‌కు చెందిన మహ్మద్ సయిఫ్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోశిస్తున్నాడు. కుటుంబ ఆదాయం సరిపోకపోవడంతో పాటు త్వరితగతిన డబ్బు సంపాదించాలనే అత్యాశతో మహారాష్ట్ర లోని నాగ్‌పూర్‌నుండి గంజాయిని తెచ్చి నాలుగు చిమ్మిలు తీసుకువచ్చి స్థానికంగా ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే ఆటో డ్రైవర్ షేక్ ఇదాయత్(24),బావార్జీ హోటల్‌లో వంటవాడిగా పనిచేసే షేక్ ఇమ్రాన్(32), ప్రైవేట్ ఉద్యోగం చేసే మహ్మద్ ఆజామ్‘34), వ్యాపారం చేసుకునే ఆవుల దినేష్‌రెడ్డి‘23), రాహుల్‌సింగ్‌లకు తనవద్ద గంజాయి వుందని సమాచారం అందివ్వడంతో వారు సయిఫ్‌ఆలీ ఇంటికివచ్చి చిమ్మిలద్వారా గంజాయి సేవించారు. పటిష్టమైన సమాచారంతో పోలీసులు గంజాయిని సేవిస్తున్న ఎనమిదిమందిని అరెస్టుచేసి వారి సెల్‌ఫోన్‌లతోపాటు అక్కడ నిలువవున్న 850 గ్రాము గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరించారు. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. ఎక్కడైన గంజాయిని సేవిస్తున్నట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సమాచారం అందించిన వారి పేర్లు గుట్టుగా వుంచడంతోపాటు గంజాయి సేవించేవారిని కటకటాల పాలు చేస్తామని ఆయన సూచించారు.

నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

రవాణారంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సైఫాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:

రవాణరంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేటు మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ నూతన ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ కొత్తగూడెంలో రెండు రోజుల పాటు జరిగిన యూనియన్ మహాసభల్లో ప్రతినిధులు పలు అంశాలపై చర్చించడం జరిగిందని చెప్పారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటోలకు పర్మిట్‌లు జారీ చేయాలని, ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను అదుకోవాలని కోరుతూ మహాసభలలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బి.వెంకటేశంగౌడ్‌ను యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమతం యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నా ర్నారు.

బి.వెంకటేశంను సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

యూనియన్ సలహాదారుగా కూనంనేని ఎన్నిక

కొత్తగూడెంలో రెండు రోజుల పాటు జరిగిన యూనియన్ మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ గౌరవ సలహాదారుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గౌరవ అధ్యక్షుడిగా ఎఐటియుసి జాతీయ నాయకుడు వి.ఎస్.బోస్, అధ్యక్షుడిగా కె.జమలయ్య, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.డి. ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా ఎండి. ఒమర్‌ఖాన్, ఎ.బిక్షపతి యాదవ్, ఉప ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్యనారాయణ, బి.తిరుమలేష్‌గౌడ్, జి.వెంకటేష్, సి.హెచ్.జంగయ్య, టి.రాములు, చందు యాదవ్, బి.రాజుగౌడ్, పి.నర్సి రెడ్డి, కోశాధికారిగా ఎస్.అశోక్ ఎన్నికైనారు.

బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే తలసాని

పాటిగడ్డ, ఎన్.బి.టీ.నగర్ నూతన అధ్యక్షుడు శేఖర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. పాటి గడ్డ, ఎన్.బి.టీ.నగర్ బస్తీకి చెందిన శేఖర్ ముదిరాజ్ బస్తీ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం మారేడ్‌పల్లి లోని తలసాని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.బి.టీ.నగర్ నూతన అధ్యక్షుడు శేఖర్‌కు ఎమ్మెల్యే తలసాని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగం పేట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అఖీల్, రఫీక్, ఇలియాజ్, సిద్దిక్, నసీమా, శారధ పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులు అంకిత భావంతో

విధులు నిర్వహించాలి : జిఎం అరుణ్ కుమార్ జైన్

కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులు సమన్వయంతో ట్రాక్ మిఇషన్లను, పరికరాలను సద్వినియోగం చేసుకొని పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో భద్రతా సమీక్ష సమావేశంలో నిర్వహించిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతా అంశాలను సమీక్షిస్తూ విధి నిర్వాహనలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ రైల్వే భద్రతా విధానాలను తప్పని సరిగా పాటించాలన్నారు. పుట్‌ఓవర్ బ్రిడ్జ్‌ల్, ఫ్లాట్‌ఫారమ్‌ల ఎత్తు,పెంపు,వేటింగ్ హాల్, తాగునీటి సౌకర్యాలు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా సమీక్ష సమావేశంలో 9 మంది రైల్వే ఉద్యోగులకు ఎంప్లాయి ఆఫ్‌ది మంత్ అవార్డులను జిఎం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనవు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌కు అమెరికా ప్రెసిడెంట్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు

హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:

అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రెసిడెంట్స్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంటన అవార్డును తొలిసారిగా ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ కత్తుల అనే తెలుగు వ్యక్తికి దక్కింది. ఆదివారం రాత్రి వాషింగ్టన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఆమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జో బైడెన్ జూనియర్ పేరుతో సర్టిఫికేట్‌ను, గోల్డ్‌మెడల్‌ను సెనెటర్ జోయ్ మంచిన్ డాక్టర్ సతీష్‌కు అందజేశారు. అమెరికాను ఆరోగ్యవంతమైన దేశంగా మలిచే బృహత్తర కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కత్తుల క్యాన్సర్ వైద్యనిపుణులుగా స్వచ్ఛందంగా సేవలందించినందుకు ఈఅవార్డుకు ఎంపిక చేసి బహుకరించారు. డాక్టర్ సతీష్ తెలంగాణకు చెందిన వారు. 29ఏళ్లగా అమెరికాలో సేవలందిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు తాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎవ్వరికీ తీసిపోరని ముఖ్యంగా వైద్యరంగంలో భారతదేశంలో ప్రపంచ స్థాయి వైద్యనిపుణులు ఉన్నారని ఈఅవార్డును తెలుగుజాతి వైద్యనైపుణ్యానికి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.

సాయిబాబా దేవాలయంలో హుండి లెక్కింపు

జిటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో హుండి లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జిటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప సాయిబాబా దేవాలయంలో సోమవారం హుండి లెక్కింపు చేశారు. దేవదాయ ధర్మధాయ శాఖ ఇన్స్‌పెక్టర్ డి.మధుబాబు, కార్యనిర్వాహన అధికారి గుమ్మడిగల సుధాకర్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. సుమారు రెండున్నర నెలలకు గాను రూ.1,79,339లు వచ్చిందని తెలియజేశారు.ఫోటోరైటప్:బోరబండ సైట్ 3లోని స్మశాన వాటికలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో పాల్గొన్న కమిటి అధ్యక్షులు వేముల యాదయ్య .తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌పిఆర్‌హిల్స్ చౌరస్తాలో ఓ ప్రవేటు స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్‌పిఆర్‌హిల్స్ లోని ఓమ్‌నగర్‌కు చెందిన సాయిచరణ్(12) 9వ తరగతి చదువుతున్నాడు. సాయంత్రం సైకిల్‌పై ఆడుకుంటూ రోడ్డు పైకి రావడంతో ఓ ప్రవేటు స్కూల్ బస్సు టైర్లకింద పడి గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలిం చగా బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. బోరడండ పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం నూతన కార్యవర్గం

శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం నూతన కార్యవర్గం

మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :

కాటేదన్ శివరాంపల్లి శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘం చైర్మన్‌గా సోమా శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.వైస్ చైర్మన్‌గా సరాబు ఆనంత గుప్తా,డైరెక్టర్లుగా ఓరగంటి మల్లేష్ గుప్తా,సేడం వెంకట రమణ గుప్తా,సేడం శ్రీనివాస్ గుప్తా,న్యాలాంటి నర్సింహా గుప్తా,గోంగూలి వెంకటేష్ గుప్తా,చవ్వ వెంకటేష్ గుప్తా,కొండా కృష్ణయ్య గుప్తాలు ఎన్నికోబడ్డారు.

అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తాం

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

బోరబండలోని సైట్ 3 స్మశాన వాటికలో ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఇందులో క్రైస్తవ, హిందు మతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ సైట్ 3లోని స్మశాన వాటికలను అన్ని వర్గాల వారు కలిసి మెలసి అభివృద్ధి పరుచుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే జిహెచ్ఎమ్‌సి తరపున స్మశాన వాటిక కమిటిని అధికారికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు చెందిన వారికి ప్రధాన్యాత కల్పిస్తామని బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్ రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డిలతో చర్చించి ఒక ప్రణాళిక బద్దంగా నూతన కమిటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.గతంలో డిప్యూటి మేయర్‌గా బాబాఫసియుద్దీన్ ఉన్నపుడు కోటిన్నర రూపాలయలతో స్మశాన వాటిక అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీజెఆర్ కమిటి అధ్యక్షులు వేముల యాదయ్య, సీతారామ్ రెడ్డి, బాలయ్య, ఆర్.యాదయ్య, వేముల వెంకటేష్, మల్లేష్, చెన్నయ్య, సతీష్, యాదగిరి, పాస్టర్ కృపాసన్నిధి, పాస్టర్ స్వామిదాను, పాస్టర్ సత్యానందం, పాస్టర్ మోజస్ తదదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం : రామకృష్ణారెడ్డి

నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :

పౌరులమంతా స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటిద్దాం... పర్యావరణంను కాపాడుకుందాం అని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. 19.వ, వార్డులో ఉన్న రోడ్లపై చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ నీరు, చెత్త నిలువ ఉంటుందో అక్కడే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. అంటు వ్యాధులకు దూరంగా ఉండాలన్నా, ఆరోగ్యానికి దగ్గరగా ఉండాలన్నా ప్రజలంతా స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఇళ్లలోని చెత్తను ఎత్తి రోడ్ల పక్కల వేయవద్దని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దోలు శ్రీరాములు, బషీర్, ఏర్పుల కుమార్, శ్రవణ్, మహేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నీ బిఈడీ అభ్యర్థులకే కేటాయించాలి

నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ డిమాండ్

బిఈడీ అభ్యర్థులతో కలిసి అభివాదం చేస్తున్న నీల వెంకటేష్ , కుమార్, పాండు తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:

స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వందశాతం బిఈడీ పూర్తిచేసిన వారికే కేటాయించాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో బిఈడీ అభ్యర్థులు ఎస్జిటి రాసుకునే అవకాశాన్ని కోల్పోయారన్నారు. దీంతో డీఈడీ వారికే ఎస్జీటీ పోస్టులకు అవకాశం లభించిదని, అలాంటప్పుడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నింటినీ బిఈడీ వారితోనే భర్తీ చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా విద్యాశాఖలోని 26వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. జాతీయ నూతన విధానం ఆధారంగా విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని ప్రైమరీ ,హైయర్ ఎడ్యూకేషన్ విభాగాలు వేర్వేరు చేయాలని ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో బిఈడీ అభ్యర్థులు భూక్యాకుమార్, పాండు, అశోక్ చౌహాన్, కిరణ్‌కుమార్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ఖానాపూర్‌లో ప్లాస్టిక్ రహిత ఇస్తరాకుల కేంద్రంను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణలో ప్రతీ పౌరుడు స్వచ్ఛందంగా భాగస్వామి కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో రంగారెడ్డి జిల్లాలోనే తొలి ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా లక్ష్మీ స్వయం కృషి "పర్యావరణ సహిత-ప్లాస్టిక్ రహిత ఇస్తరాకుల" తయారీ కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా చిన్నతనంలో సహజసిద్దంగా లభించే మొక్క ఆకులతో తయారు చేసిన ఇస్తరాకులను పండగల సమయంలో, శుభ కార్యాల సమయంలో భోజనం చేసేందుకు ఉపయోగించే వారమన్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్లాస్టిక్ భూతం అన్నింటిని కబళించివేసిందన్నారు. ఇప్పుడు ఏ శుభకార్యంకు వెళ్లినా ప్లాస్టిక్ ఇస్తరాకులు, గ్లాసులను విపరీతంగా వాడేస్తు, భూమి, నీరు, గాలి కాలుష్యం పెరుగడంలో అందరం బాగస్వాములం అవుతున్నామన్నారు. భావి తరాల బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్నా, గాలి, నీరు, మట్టి కాలుష్యం నుంచి కాపాడబడాలన్నా ప్రజలందరూ తిరిగి ప్రకృతి సిద్దమైన జీవనంను గడుపాలన్నారు. ఖానాపూర్‌లోని మహిళలు ప్లాస్టిక్‌ను వాడకుండా కేవలం ఆకుల తోనే ఇస్తరాకులను తయారు చేసేందుకు ముందుకు రావడం అభిందనీయమని, ఇలాంటి కేంద్రాలు మరిన్ని పెట్టేందుకు మహిళా సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి నుంచి గండిపేట మండలంలోని ప్రజలందరూ సహజసిద్దమైన ఆకులతో తయారు చేసే ఈ ఇస్తరాకులనే మీ శుభకార్యాలలో వాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మార్పు మనతోనే ప్రారంభమవ్వాలన్న కసితో అందరూ ఈ ఆకులను వాడాలన్నారు. అలాగే ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పరిశుభ్రత-పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ల శ్రీనివాస్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండయ్య ముదిరాజ్, క్యాతం అశోక్ యాదవ్, రామేశ్వరం నర్సిహ్మా, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల

కూల్చివేతల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నల్లచెరువులో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్‌తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు సోమవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి ఇక్కడకు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలకు కనీస సమయం కూడా ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకూటి కోసం పది

మాట్లాడుతున్న జెఎసి నేతలు

సమస్యల సాధనకై ఛలో వేములవాడ

కొమురవెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : దేవాలయాలలోని అర్చక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 25న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించే అర్చక, ఉద్యోగుల జెఎసి సమావేశాన్ని విజయవంతం చేయాలని కొమురవెల్లి జెఎసి అధ్యక్షులు పి.అంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు బి.నవీన్ తెలిపారు. సోమవారం శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 888 జీవో సవరణ చేయాలని పెన్షన్ పౌండ్ డిపాజిట్ చేయాలన్నారు. అర్చకులకు, ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. తదితర డిమాండ్ల సాధనకై నిర్వహించతల పెట్టిన జెఎసి సమావేశంలో అర్చకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ఎం.భాస్కర్, కోశాధికారి ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి : ఎసిపి వాసాల సతీష్

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎసిపి వాసాల సతీష్

హుస్నాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడంతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏసీపీ వాసాల సతీష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు సీఐ కోంద్ర శ్రీనివాస్‌తో షీటీమ్ కలసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు,సామాజిక మాధ్యమాలు వాటి ప్రభావం, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, మహిళా రక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, విద్యార్థి చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమోరాల వినియోగం, ఈవీటీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికల అభద్రతాభావానికి లోను కావద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. అవసరమైతే 100, 8712667434 నంబర్‌లకు సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, షీటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సదయ్య,మహిళా కానిస్టేబుల్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్స్ కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

హుస్నాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకుని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తోట మహేష్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌తో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. పోలీస్ స్టేషన్‌లో చెట్లకు ఎండిపోయిన రాలిన ఆకులు(చెత్తను) కంపోస్టు ఎరువుల తయారీకి పంపించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత పాటించాలన్నారు. పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు కనీసం వారానికి రెండురోజులు శ్రమదానం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, వైస్‌చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ భాగ్యరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేసిన పనులు వెంటనే ప్రారంభించాలి

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు చంద్రయ్య, మల్లికార్జునరెడ్డి

రోడ్డును పరిశీలిస్తున్న నేతలు

హుస్నాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : హుస్నాబాద్ నుండి మహ్మదాపూర్‌వరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఏడునెలల క్రితం రెండున్నర కోట్లతో శంకుస్థాపన చేసిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఈ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రోడ్డు పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పట్టణంలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినా వాటిని పక్కన పెట్టారని మంత్రి శంకుస్థాపన చేసిన రోడ్డుతో పాటు గత ఎమ్మెల్యే సతీష్‌కుమార్ శంకుస్థాపన చేసిన అన్ని అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డును పరిశీలించిన వారిలో సునిత, లక్ష్మన్ తదితరులు పాలొ ్గన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు పొడిగింపు

వర్గల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26 విద్యా సంవత్సరం 6వ తరగతిలో ప్రవేశము కొరకు ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సౌలభ్యానికి పరిపాలనా కారణాల రీత్యా అక్టోబర్ 7వ తేదీ వరకు పొడిగించినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నవోదయలో 6వ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం 5వ తరగతి 2024-25 విద్యా సంవత్సరం ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ ఉండాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనే ఉండాలని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్‌లో లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకు ప్రధానోపాధ్యాయుని సంతకంతో కూడిన దృవపత్రం, ఫోటోతో దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం : ఎమ్మెల్యే

మిరుదొడ్డి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల మోజులో పడి పోకుండా ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడోత్సవాలను ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు క్రీడా ప్రాంగణాలు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవుకున్న వారు ఎందరో ఉన్నత స్థానాలల్లో ఉన్నారని గుర్తు చేశారు.

జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో ఎంఈవో జోగు ప్రభుదాస్, బిఆర్ఎస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు సుతారి నర్సింలు, పోలీసు రాజు, వల్లాల సత్యనారాయణ, సుకూరి లింగం, చార్వాక కుమార్, గొట్టం రాదాకృష్ణ, మద్దెల రాజేశం, సాన యాదిగిరి, తోట అంజిరెడ్డి, గొట్టం బైరయ్య, బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అందరిచూపు బిజెపి వైపు

బిజెపి కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

కేశంపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమ వారం ఇప్పలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీ నాయకులు బిజెపి వైపు చూస్తున్నారని బిజెపితోనే రాష్ట్ర దేశ భవిష్యత్తు ఉంటుందని ఒక్కొక్క కార్యకర్త 100 సభ్యత్వాలు చేర్పించేలా కృషి చేయాలని రాష్ట్ర దేశ ప్రజలు నరేంద్ర మోడీగారి నాయకత్వాన్ని నమ్మి భార తీయ జనతాపార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐర్లండ్ మహేష్ మధు భక్తవత్సల శ్రీహరి మహేష్ సిద్దు శివ మరియు గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎదురెదుగా బైకులు ఢీ..వ్యక్తికి తీవ్రగాయాలు

కేశంపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : కేశంపేట మండల కేంద్రం నుంచి కాకునూరు గ్రామానికి వెళ్లే రహదారిలో కేశంపేట దగ్గరలో మూలమలుపు వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని కాకునూర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్యకు తీవ్ర గా యాలయ్యాయి. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో కేశంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరగైన చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ఆసుపత్రికి తరలిం చినట్లు తెలిసింది.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ధారూర్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలపరిధిలోని మోమిన్‌కూర్దు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజు అదే మండలం హరిదాసుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మితో వివాహం అయ్యింది. అయి తే భార్య తరచూ గొడవ పడి తమ అమ్మగారింటికి వెళ్లేది. అయితే ఏడు నెలల క్రితం రాజుతో గొడవపడి అమ్మగారింటికి వెళ్లిపోయింది. శనివారం రాజు గ్రామ పెద్దలతో మాట్లాడి తన భార్యను తీసుకురావడానికి వెళ్లగా బామ్మర్ధి మల్లేశం రాజుని బూతులు తిడుతూ ఇంట్లో నుంచి వెళ్లగొట్టారు. మనస్థాపానికి గురైన రాజు మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వెనక భాగంగంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అంబులెన్స్ సహాయంతో వికారాబాద్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మార్గ మధ్యలోనే మరణిం చినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

కొడంగల్ పురపాలిక ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త : కొడంగల్ మున్సిపల్ పరిధిలో నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో తడిపొడి చెత్త వేర్వేరుగా బుట్ట లో వేసి కంపోస్ట్ తయా రు చేయడంపై మరియు పరిసరాలు వ్యక్తిగత శుభ్రత పాటించకపోతే వచ్చే వ్యాధు లపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ సీనియర్ అసిస్టెంట్ ఆంజనే యులు ఎన్విరన్మెంట్ ఇంజనీర్ భరత్ నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్‌రాజు సిబ్బంది పాల్గొనా ్నరు.

రైతు రుణమాఫీపై అపోహలు వద్దు

డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఆంజనేయులలు

కుల్కచర్ల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : రైతులకు రెండు లక్షల రుణ మాఫీపై అపోహ లు వద్దని చాలామంది రైతులు రుణమాఫీ లబ్ధి పొందారని రుణమాఫీ కాని వారు దిగులు చెందకుండా మీ యొక్క పత్రాలు అధికారులకు సమర్పిస్తే రుఫమాఫీ జరుగు తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసుని భీమ్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయలు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మండల పరిదిలోని కుస్మసముద్రం గ్రామ గోరిగడ్డ తండాలో వారు రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉం టుందని ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్ సెల్ అధ్యక్షుడు రామచంద్రనాయక్ మాజీ ఎంపిపి పరమటి అంజయ్య జలీల్ రామ చంద్రయ్య జంగయ్య కృష్ణయ్య పాల్గొ ్నారు.

మహిళల భద్రతే షీటీం లక్ష్యం

షాద్‌నగర్ షీటీం ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి

నందిగామ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : మహిళల భద్రతే షీటీం లక్ష్య మని మహిళలపట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సమస్యల్లో చిక్కుకున్నవారికి షీటీం అందుబాటులో ఉంటుం దని షాద్‌నగర్ డివిజన్ షీటీం ఏఎస్ఐ గోపాలరెడ్డి అన్నారు. సోమవారం నందిగామ మండల కే ంద్రంలో జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో 250 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివి స్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డివిజన్ షీటీం హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య సురేష్ భార్గవి వెంకటేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ళ,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త చేవెళ్ల ప్రభత్వ అసుపత్రిలో వైద్యులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పేదలకు వైద్య సేవలను సకాలంలో అందించాలని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య సూచించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ అసుపత్రిని అకాస్మీకంగా చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య తనిఖీ చేశారు. అసుపత్రిలో సిబ్బంది పనితీరును,వార్డులను, రోగులలు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నిత్యం విధులకు తప్పనిసరిగా రావాలని, విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.ఆసుపత్రికి వస్తున్న ప్రజలకు వైద్య సేవలు అందంచిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యులపై పిర్యాదులు వస్తున్నాయని, మరోసారి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు. అసుపత్రిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని, కాంట్రాక్ట్ వైద్యలు, రెగ్యూలర్ వైద్యులు వివరాలు అగిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మందులను తెప్పించాలన్నారు. అసపత్రికి వస్తున్న ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్త కుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో అసుపత్రి ఇంచార్జి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, పెంటయ్యగౌడ్, రాములు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదు

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ

ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం సమంజసం కాదని తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ అన్నారు. సొమ వారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతీపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టిశ్రీరాములు దేశం గర్వించదగ్గ రాయకుడని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మరుగ్గా పాల్గొని మహాత్మ గాంధీ ప్రశంస లందుకున్నారు. అలాంటి మహానీయుని పేరుని తొలంగిం చడం సరైందికాదరి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి పునరా లోచిం చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ పోలిక చైర్మన్ చింతల రవికుమార్, జిల్లా అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం, ప్రధా న కార్యదర్శి గాంధీ సురేష్, కోశాధికారి కిరణ్, లక్ష్మయ్య, మధుసూదన్, రవికుమార్, సురేశ్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు శశాంక, ప్రతీక్ జైన్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి(62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ శశాంకకు విన్నవిస్తూ సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ఆ న్‌లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేసి, తదనంతరం పరిశీ లన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్ట ర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబం ధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపించడం జరుగుతుందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టడం చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఒకవేళ విన తులు పరిష్కారం కానట్లయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొ నాలని సూచించారు. ప్రజావాణి రిజిస్టర్ నిర్వ హించాలని సూచించారు. రిజిస్టర్‌లో నమోదు చేయ డం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నా యని తెలుస్తుందని తెలిపారు.ప్రజావాణి వచ్చేట ప్పుడు రిజిస్టర్ తీసుకుని రావాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో..

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్యరమే పరిష్కరించడా నికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని స మావేశం హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్,ఆర్డిఒ వా సు చంద్రలతో కలిసి ప్రజల నుండి 179 ఫీర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా అధికా రులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థా యిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాల ని తెలిపారు. రుణ మాఫీపై వస్తున్న ఫీర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాకపోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కర దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఒ వాసుచంద్ర,జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

ప్రజావాణిలో 120 ఫిర్యాదులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23. ప్రభాతవార్త ఃి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో 120 ఫిర్యాదులు వ చ్చాయి. జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను డిప్యూటి కలెక్టర్ సైదులు, జిల్లా సంక్షే మ అధికారి కృష్ణారెడ్డిలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

వికారాబాద్,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: రాజీమార్గమే రాజ మార్గంగా భావించి కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు కేసులలో కక్షిదారులైనటువంటి వారి కోసం ఈ నెల 28 న జిల్లాలోని అన్ని కోర్టులలో న్యాయశాఖ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు ఎవరైనా వారి కేసుల రాజీ కొరకు వేచి చూస్తున్నట్లు అయితే 28న జరిగే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదైన వారు రాజీ కావా లి భావిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారుల సమయం, విలువైన కోర్టు సమయం వృధాకాకుండా ఉంటుందని పేర్కొ న్నారు.ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీసులు, న్యాయ వాదులు కక్షిదారులకు లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించి అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొనేలా చూడాలని తెలిపారు.

పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దు

షాద్‌నగర్, ప్రభాతవార్త, సెప్టెంబరు 23 : పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాల యానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతి పాదిం చిందని, అందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్త ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆగీరు రవికుమార్ గుప్త, సరాపు రమేష్, తదితరులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి వినతిపత్రం అందజేశారు. తెలుగురాష్ట్రాల కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేపట్టిన పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడు అని, మా ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయకుండా పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాల యం పేర్లు యధాతథంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారరు. సురవరం ప్రతాపరెడ్డి పేరు వేరే ప్రాజెక్టులకు పెట్టాలని కోరారు. వినతిపత్రం సమర్పిం చిన వారిలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త, తెలంగాణ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు అర్థం లక్ష్మయ్యగుప్త, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశంగుప్త, ప్రధాన కార్యదర్శి గండె సురేష్, మాజీ ప్రధానకార్యదర్శి సరాపు రమేష్‌కుమార్, రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి రామిని రామనాథం, పాల మధు, యాచారం మండల అధ్యక్షుడు వీరబ్రహ్మ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు పసునూరి వినోద్ కుమార్, యంసాని శ్రీనివాస్, తాటి విజయ్‌కుమార్, గుడిపల్లి త్రినాథ్, గుబ్బ శ్రీని వాసులు, నీల నాగరాజు, తదితరులు ఉన్నారు.

శ్రీలంకలో ఎర్రజెండా గెలుపుపై హర్షం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండి స్వామి

గజ్వేల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో ఉత్కంఠంగా సాగిన త్రిముఖ పోరులో మార్క్సిస్టు నేత అనుర కుమార దిస నాయకే విజయం సాధించడం పట్ల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి హర్షం వ్యక్త

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న మున్సిపల్ కమిషనర్

లైసిఎం స్కూల్‌లో స్వచ్ఛతా హి సేవ

-విద్యార్థులకు బహుమతులు అందచేసిన మున్సిపల్ కమిషనర్

జహీరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త: పట్టణంలోని 4వ వార్డులో కొనసాగుతున్న లైసిఎం స్కూల్‌లో సోమవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, పోస్టర్ ప్రెజంటేషన్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషన్ శ్రీనివాస్‌రెడ్డి హాజరై పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇనన స్పెక్టర్ సంధ్యకుమారి, మున్సిపల్ అధికారులు రాజ్‌కుమార్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో ప్రజావేదిక

సిర్గాపూర్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీపై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ మలూసర్ నాయక్ ఆధ్వర్యంలో ఏపిఓ బసవరాజ్ సమక్షంలో ఈజీఎస్ అభివృద్ధి పనుల సోషల్ ఆడిటింపై చర్చించారు.10 రోజుల నుంచి మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో చేపట్టిన ఉపాధి హామీ పనులు, వేతనాల చెల్లింపులపై డిఆర్‌పిలు సర్వే చేసిన నివేదికలను సభలో చదివి వినిపించారు.

317 బాధిత ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు పంపాలి

-ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్ డిమాండ్

ఎస్టీయూ సభ్యత్వ నమోదు చేస్తున్న నేతలు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వెంటనే బేషరతుగా వారి వారి స్థానిక జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ మండలంలోని మాచవరం, రాజ్‌పల్లి, మక్తభూపతిపూర్, అవుసులపల్లి పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయి ఇక ఎన్నటికీ మా స్థానాలకు మేము వెళ్లే పరిస్థితిలేదని మానసికంగా కృంగిపోయి బోధనపై సరిగ్గా దృష్టి పెట్టలేకపోతున్నారన్నారు. ఇటీవల మంత్రివర్గ ఉప సంఘానికి దరఖాస్తు చేసుకున్న అందరూ ఉపాధ్యాయ బాధితులకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, ఆమోదయోగ్యమైన పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. వెంటనే పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు సృష్టించి ఎస్టీటీ (బీఈడీ) ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య, జిల్లా నాయకులు అశోక్, వేణుగోపాల్, ఎల్లం అరుణ్‌కుమార్, దిలీప్ కుమార్, దుర్గరాములు, మల్లేష్, మండల శాఖ అధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బోనస్ ఇవ్వాలి : బిజెపి నేత అరుణ్‌రాజ్

సిర్గాపూర్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి పంచాయతీ, మున్సిపాలిటీలలో పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేస్తున్న కార్మికులకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బోనస్ ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ డిమాండ్ చేశారు. గ్రామాల, పట్టణాల పరిశుభ్రతకు పాటుపడుతున్న కార్మికులకు రానున్న దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని రూ. 10వేల బోనస్‌ను అందించాలని ప్రభుత్వానికి సూచించారు. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు చురుకుగా సాగుతోందన్నారు.

జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మల్లేశం

లెక్చరర్ మల్లేశంను సన్మానిస్తున్న దృశ్యం

రామాయంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా గూడూరు మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేస్తున్న ఆయనను కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఎంతో రుణపడి ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి, లెక్చరర్లు బాలప్రకాష్, బాబురావు, బాలాగౌడ్, సురేందర్‌రెడ్డి, అశోక్ గౌడ్, మస్తాన్, శ్రీశైలం, ఆంజనేయులు, యాదగిరి, సురేష్ గౌడ్, శ్రీదేవి, మంగతో పాటు కళాశాల సిబ్బంది ఉన్నారు.

ఈజీఎస్‌లో వెలుగులోకి వస్తున్న పలు అక్రమాలు

వెల్దుర్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రంగచారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈజీఎస్ పనుల్లో పలు అక్రమాలు జరిగినట్లు రిసోర్స్ పర్సన్లు తెలుపడం జరిగిందన్నారు. మెజర్‌మెంట్‌లు లేకుండానే డబ్బులు ఇవ్వడం, ఈజీఎస్ కూలీలు పనులు చేయకుండా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, ఒకే ఇంట్లో భార్య భర్తలు ఇద్దరికీ జాబ్‌కార్డులు ఇవ్వడం లాంటి ఇతర పనులు చేయడం జరిగిందన్నారు. దీనిపై ఫిర్యాదు చేయగా రికవరీ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఉమాదేవి, పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక దృశ్యం

నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ అసత్య ప్రచారం

జహీరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

జహీరాబాద్‌నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచనల మేరకు అల్లోల్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరా సంగం, కోహీర్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ హాయంలోనే జరిగిన అభివృద్ధి కానవస్తుందని, బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని తాము చేశామని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. గతంలో ఆర్‌అండ్‌బికి సంబంధించి ఎమ్మెల్యే మాణిక్‌రావు 28 కోట్ల 15 లక్షల రూపాయల నిధులను, పంచాయితీ రాజ్ శాఖకు సంబంధించిన 26 బిటీ రోడ్ల పనులకు 52 కోట్ల రూపాయల నిధులను 2022వ సంవత్సరంలోనే మంజూరు చేయించారని గుర్తు చేశారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు

కాంగ్రెస్ నాయకులకు నియో జకవర్గంపై అభిమానంఉంటే పాడైపోయిన రోడ్లకు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ పనులకు నిధులు మంజూరు చేయించాలని హితువు పలికారు. సమావేశంలో కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, పార్టీ యూత్ మండల అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్ బిసిసెల్ అధ్యక్షులు అమిత్‌కుమార్, నియో జక వర్గంలోని తాజా మాజీ సర్పంచ్‌లు చిన్నరెడ్డి, రాజేశ్‌ఖర్, బస్వరాజ్, ప్రభు పటేల్, ఝరాసంగం పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎజాజ్ బాబా, మాజీ ఎంపిటిసి సభ్యులు రాములు, నాయకులు అనిల్, ప్రభాకర్, దత్తరెడ్డి, శంకర్, రాములు, నర్సింలు, సిద్దన్న, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: ఏరా ఎలాగున్నావ్, ఎన్నాళ్ళయిందో మిమ్మల్ని చూసి, ఇంట్లో అందరూ బాగున్నారా అంటూ పదవ తరగతి స్నేహితులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అందరూ 18 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో అనందోహత్సాహాలతో తమ అమూల్యమైన సమయాన్ని కొద్ది గంటలపాటు గడిపారు. ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన ఆ కొద్ది మధుర క్షణాలను ఆనందంగా గడిపారు. చదువు చెప్పిన గురువులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. చిన్నశంకరంపేట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరం చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని రాధేశ్యాం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందించారు. అనం తరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలలో నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో సామ్రాట్, సుధాకర్, సంతోష్‌గౌడ్, పృథ్వీరాజ్, శ్రవణ్, మంగళ్‌పాండే, నవీన్, నారాయణ, సందీప్, నిర్మల, రజిత, అంకుశ, రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వెల్దుర్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: మండలంలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నాయకులు మల్లేశంతో పాటు పలువురు నాయకులు పుట్టులింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కావడంతో శివునికి ప్రీతి అయిన ఈ రోజు శివలింగాన్ని దర్శించుకుంటే ప్రతిఫలం దక్కుతుందని, అందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

సిఎం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు

-పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ

మాట్లాడుతున్న శశిధర్‌శర్మ

వర్గల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు కృషి చేస్తుండగా ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి సూచించిన వివిధ ప్రతిపాదనలకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షుడు శశిధర్‌శర్మ పేర్కొన్నారు. వర్గల్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికకాగా వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కార్ చర్యలు తీసుకుంటుండగా ఉచిత విద్యుత్ నిర్ణయంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఖాళీ పోస్టుల భర్తీపై ప్రభుత్వం దృష్టి సారించగా, ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న బదిలీల సమస్యను పరిష్కరించుకున్నట్లు తెలిపారు. గ్రామీణ విద్య బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పిఆర్‌టియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుండగా పేద విద్యార్థుల అభ్యున్నతి సామాజిక బాధ్యతగా గుర్తించి పిఆర్‌టియు వారిని తీర్చిదద్దడమే లక్ష్యంగా బాధ్యతతో వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించగా అసోసియేట్ అధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, గజ్వేల్ శాఖ అధ్యక్షుడు వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఉచిత హెల్త్ క్యాంప్

**కేశంపేట,సెప్టెంబరు23,ప్రభాతవార్తఃఃః